క్లుప్తంగా

స్వాములకు భిక్ష ఏర్పాటు



గుర్వాయిగూడెం అయ్యప్ప ఆలయంలో భిక్ష స్వీకరిస్తున్న స్వాములు

జంగారెడ్డిగూడెం: మండలంలోని గురవాయిగూడెం గ్రామంలో వేంచేసియున్న శ్రీహరి హరసత అయ్యప్ప స్వామి వారి దేవస్థానంలో 17వ రోజు భిక్ష దాతలుగా జంగారెడ్డిగూడెం వాస్తవ్యులు అభిన దత్తాత్రేయ, సత్యవతి దంపతులు, ములగలంపల్లి వాస్తవ్యులు వేముల కృష్ణారావు స్వామి వారి శిష్య బృందం చేయించారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ ప్రెసిడెంట్ చిన్ని వాసు స్వామి, సెక్రటరీ గంగు జగన్‌మోహన్‌రెడ్డి, కోశాధికారి కూన పార్వతి గుంట్ల వెంకటేశ్వరరావు, కోట్లేపర కృష్ణారావు, నెక్కలపూడి సూర్యచంద్రరావు, రొక్కం కృష్ణారావు, ఆలయ మేనేజర్ గణేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మద్ది అంజన్నకు అభిషేక సేవ

జంగారెడ్డిగూడెం: గుర్వాయిగూడెం మద్ది ఆలయంలో ఆంజనేయస్వామికి శనివారం సందర్భంగా అభిషేక సేవ నిర్వహించారు. ఆలయ ముఖ మండపంలో పంచామృత అభిషేకం ఆలయ అర్చకులు, వేద పండితుల ఆధ్వర్యంలో నిర్వహించారు. మధ్యాహ్నం వరకు స్వామి వారి ఆలయానికి పలు సేవల రూపేణా రూ.1,02,230 సమకూరినట్లు ఈవో ఆర్‌వీ చందన తెలిపారు.

కుర్చీలు, యూనిఫాం అందజేత



విద్యార్థులకు యూనిఫాం అందజేస్తున్న దాతలు

కామవరపుకోట: స్థానిక కామవరపుకోట ప్రభుత్వం డిగ్రీ కళాశాల అభివృద్ధికి దాతలు ముందుకు రావడం శుభ పరిణామమని కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ఎం.మల్లేశ్వరరావు తెలిపారు. స్థానిక కొత్తూరు గ్రామానికి చెందిన సిరిగినేటి తారక శ్రీనివాసరావు, మున్నంగి శ్రీను, వీరమల్ల మధుసూదనరావు కళాశాల గ్రంథాలయానికి కుర్చీలతో పాటు విద్యార్థులకు ఉచితంగా యూనిఫాం అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు ధారావతు మల్లేష, బి.రాజు, పి.ఏడుకొండలు, ఎం.విజయకృష్ణ పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే బాలరాజు ఆర్థిక సాయం



మహిళకు ఆర్థిక సాయం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే బాలరాజు

బుట్టాయగూడెం: ఇటీవల మండలంలోని లక్ష్మీపురం సమీపంలో బస్ డోర్ వద్ద నుంచి ప్రమాదవశాత్తూ కింద పడి చేతికి గాయమైన మహిళ జయమ్మకు వైద్యం కోసం శనివారం మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు మండలంలోని దుద్దుకూరులో ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్రీ బస్‌లో పరిమితికి మించి జనాలను ఎక్కించడం వలన ఈ ప్రమాదం జరిగిందన్నారు. ఆమెకు రూ.3 లక్షల వరకూ ఖర్చవుతుందని వైద్యులు చెప్పారని తెలిపారు. అయితే తన వంతు సహాయంగా కొంత మేర ఆర్థిక సహాయం చేసినట్లు చెప్పారు. ఈ మేరకు మాజీ ఎమ్మెల్యేకు మహిళలు కృతజ్ఞతలు తెలిపారు.

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

చింతలపూడి: చింతలపూడి సబ్ జైల్‌ను జూనియర్ సివిల్ జడ్జి సి.మధుబాబు శనివారం సందర్శించారు. సబ్ జైల్‌లో ముద్దాయిలకు అందజేస్తున్న ఆహారం, వసతి సదుపాయాల గురించి జైలు అధికారులను ఆరా తీశారు. వంటశాల స్టోర్ రూములను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఖైదీలకు చట్టాలపై అవగాహన కలిగించారు. కార్యక్రమంలో ఉపకారాగార పర్యవేక్షణాధికారి కృపానందం, ప్యానల్ న్యాయవాదులు ఎల్‌వీ చైతన్య, ఎం.సర్వేసు, జి.విజయరావు, సీహెచ్‌వీ సత్యనారాయణ, సబ్‌జైల్ సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం

బుట్టాయగూడెం: జీలుగుమిల్లి జాతీయ రహదారి పోలీస్ స్టేషన్ సమీపంలో శనివారం రాత్రి రోడ్డు ప్రమాదం జరిగింది. కాకినాడ పోర్టుకు వెళ్తున్న గ్రానైట్ తరలిస్తున్న లారీని పండ్లు రవాణా చేస్తున్న ఐషర్ వ్యాన్ వెనుక నుండి ఢీ కొట్టినట్లు స్థానికులు తెలిపారు. ఈ సంఘటనలో వ్యాన్ ముందు భాగం కొద్దిగా ధ్వంసమైంది. వ్యాన్ ట్రక్ పక్కకు ఒరగడంతో అందులో ఉన్న సీతాఫలాలు, దానిమ్మ, తదితర పండ్లు ప్యాకింగ్ చేసిన పెట్టు చెల్లాచెదురుగా పడిపోయాయి. ఆ సమయంలో భారీ వర్షం కురుస్తుంది. అయినప్పటికీ ప్రజలు చెల్లాచెదురుగా పడిన ఫ్రూట్స్ తీసుకునేందుకు ఎగబడ్డారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు అక్కడికి వచ్చి వారిని నిలువరించారు.

పండగ వేళ.. తస్మాత్ జాగ్రత్త

జంగారెడ్డిగూడెం: బాణసంచా వ్యాపారం ఊపందుకోలేదు. దీపావళి వచ్చిందంటే మూడు రోజులు ముందుగానే బాణా సంచా దుకాణాల వద్ద ప్రజల హడావుడి కనిపించేది. దీపావళికి టపాసులు కాల్చడం అంటే ప్రజలు ఎంతో మక్కువ చూపిస్తారు. ముఖ్యంగా చిన్నారులకు ఎంతో ఆనందాన్ని పంచే పండుగగా దీపావళి నిలుస్తుంది. అటువంటి పండుగ ప్రస్తుతం వెలవెలబోయే పరిస్థితి నెలకొంది. బాణసంచా దుకాణాలు వినియోగదారులు లేక వెలవెలబోతున్నాయి. ఎంతో పెట్టుబడి పెట్టి బాణసంచా దుకాణాలు ఏర్పాటు చేసిన వ్యాపారులకు నిరాశ మిగులుతోంది. బాణసంచా దుకాణం ఏర్పాటు చేయాలంటే ఎన్నో నియమ నిబంధనలు అనుసరించి ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. దీనికి మందు సామగ్రితో పాటు అదనంగా ఖర్చు చేయాల్సి ఉంటుంది. ఎంతో రిస్క్‌తో కూడుకున్న వ్యాపారం అయినప్పటికీ కొద్దో గొప్పో లాభాలు వస్తాయనే ఉద్దేశ్యంతో వ్యాపారులు దుకాణాలు ఏర్పాటు చేశారు.



జంగారెడ్డిగూడెం అశ్వారావుపేట రోడ్డులో ఏర్పాటు చేసిన బాణాసంచా దుకాణాలు

అయితే విక్రయాలు లేక పెట్టుబడులు వస్తాయో లేదో అనే అయోమయంలో ఉన్నారు.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు

- టపాసులు కాల్చేటప్పుడు అగ్ని ప్రమాదం జరిగితే వెంటనే ఫైర్ స్టేషన్‌కు సమాచారం అందించాలి.
- టపాసులు నాణ్యమైనవి ఎంచుకోవాలి. లైసెన్స్ ఉన్న షాపుల్లోనే కొనాలి.
- వాహనాలపై కవర్లు వేసి ఉంచాలి. వీలైనంత వరకు ఇంటి లోపల వాహనాలను భద్రపరుచుకోవాలి.
- పిల్లలు, పెద్దలు కాటన్ దుస్తులు ధరించి టపాసులు కాలిస్తే మంచిది.

జాగ్రత్తలు తప్పనిసరి



పిల్లలు, పెద్దలు ఎంతో ఆనందంగా నిర్వహించే పండగ దీపావళి. ఈ పండగకు అందరికీ గుర్తొచ్చేది హోరెత్తించే టపాసులు, రంగు రంగుల వెలుగులు విరజిమ్మే దీపాలు. పండగ పూట టపాకాయలు కాల్చడంలో ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్నా ప్రమాదాలు జరిగి జీవితాన్నే కోల్పోవాల్సి వస్తుంది. పిల్లల విషయంలో తల్లిదండ్రులు మరిన్ని జాగ్రత్తలు పాటించాలి.

–యు.రవిచంద్ర, డీఎస్పీ, జంగారెడ్డిగూడెం

బాల్య వివాహాలపై అవగాహన తప్పనిసరి



బాలికలకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

బుట్టాయగూడెం: స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్‌లో శనివారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలికా దినోత్సవ వారోత్సవాలు ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ యూవీ పద్మావతి మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా బాలికలు ఎదుర్కొంటున్న లింగ అసమానతలు, విద్య, పోషణ, చట్టపరమైన హక్కులు, వైద్య సంరక్షణ, హింస, బాల్య వివాహాలపై బాలికలందరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. బాలకలకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సుబ్బలక్ష్మి, సూపర్వైజర్‌లు ఝాన్సీ, వెంకటలక్ష్మి, ఉష, అంగన్‌వాడీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

కామయ్యపాలెంలో విద్యుత్ కోతలు

బుట్టాయగూడెం: జీలుగుమిల్లి మండలం కామయ్యపాలెంలో శనివారం ఉదయం నుంచి రాత్రి 8:30 వరకూ తీవ్రమైన విద్యుత్ కోతను ప్రజలు ఎదుర్కొన్నారు. ఉదయం 10:30కు కరెంట్ తీసిన విద్యుత్ అధికారులు రాత్రి సమయం వరకూ కరెంట్ ఇవ్వకపోవడంతో అటు మంచి నీటికి, ఇటు వ్యవసాయ పనులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నామని రైతులు, వినియోగదారులు తెలిపారు. కరెంట్ సమస్య కోసం సంబంధిత ఎల్ఐ, ఏఈకి ఫోన్‌లు చేస్తే సరైన సమాధానం చెప్పకపోగా అగౌరవంగా మాట్లాడుతున్నారని గ్రామస్తులు వై.లక్ష్మణ్ తెలిపారు.

వృద్ధులకు నిత్యావసరాల అందజేత

జంగారెడ్డిగూడెం: జంగారెడ్డిగూడెం డాంగేనగర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నడవలేని స్థితిలో ఉన్న వృద్ధ దంపతులకు 25 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా డాంగేనగర్ అంబేద్కర్ యువజన సంఘం వ్యవస్థాపకులు అమృతల రంగా, గౌరవ అధ్యక్షుడు నేలపోలు ప్రభాకర్‌రావు మాట్లాడుతూ జంగారెడ్డిగూడెం గౌరీశంకరపురం ఎంపీపీ పాఠశాల దగ్గర అద్దె ఇంట్లో నివాసం ఉంటున్న చిటికెన సత్యనారాయణ వృద్ధ దంపతులు ఇద్దరూ నడవలేని స్థితిలో ఇబ్బంది పడుతున్నారు. ఈ మేరకు దాతలు బాలాజీ నగర్ ఎంపీపీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగరాజు 25 కిలోల బియ్యం, కూరగాయల వ్యాపారి లక్ష్మణ్ సహకారంతో నిత్యావసర సరుకులు అందజేశామని తెలిపారు. కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మణరావు, పఠాన్ బాజీ, ఉపాధ్యక్షుడు ఎల్. శ్రీనివాస్, రిపోర్టర్ కేఎస్ శంకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

వైద్య కళాశాలల ప్రైవేటీకరణ దారుణం

జంగారెడ్డిగూడెం: వైద్య కళాశాలల ప్రైవేటీకరణ దారుణమని వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి, మచిలీపట్నం పార్లమెంట్ పరిశీలకులు అన్నారు. పేదలకు విద్య, వైద్యం దూరం కాకూడదనే ఉద్దేశ్యంతో కోటి సంతకాల సేకరణ, రచ్చబండ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. జంగారెడ్డిగూడెం పట్టణంలోని ఆయా వార్డుల్లో నాయకులు కోటి సంతకాల సేకరణ శనివారం చేపట్టారు. ఈ సందర్భంగా జెట్టి గురునాథరావు మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 17 వైద్య కళాశాలలను తీసుకొచ్చారన్నారు. వీటిలో కొన్ని సేవలు అందిస్తున్నాయన్నారు. నేడు కూటమి ప్రభుత్వం వీటిని ప్రైవేట్ పరం చేసే దిశగా అడుగులు వేస్తుందన్నారు. దీని వలన వైద్య విద్యతో పాటు, ప్రజలకు అందే వైద్య సేవలు భారంగా మారే పరిస్థితులు ఏర్పడుతాయన్నారు. దీనిని గమనించిన వైఎస్సార్ సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రచ్చబండ కార్యక్రమం ద్వారా ప్రజలకు వైద్య కళాశాలల ప్రైవేటీకరణ వలన కలిగే నష్టాలను వివరిస్తూ కోటి సంతకాల సేకరణ చేపట్టాలని నిర్ణయించారన్నారు. ఈ నెలాఖరులోగా జంగారెడ్డిగూడెం పట్టణంలో 10 వేల సంతకాలు సేకరించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పట్టణాధ్యక్షుడు కర్పూరం గుప్తా, వైఎస్సార్ సీపీ నాయకులు ముప్పిడి శ్రీనివాసరావు, ముప్పిడి వీరాంజనేయులు, కుక్కల ధర్మరాజు, పీపీఎన్ చంద్రరావు, చిటికెల అచ్యుతరామయ్య, బత్తిన చిన్న, జెట్టి సత్య ఆదిత్య, నేకూరి కిషోర్, ఉగ్గం ప్రసాద్, ఉగ్గం ప్రసాద్, లోకారపు వెంకటేశ్వరరావు, నేట్రు గణేష్, రఫీ, అడబాల రాంబాబు, తాడేపల్లి ఉమా, రాధిక, చిత్తపురి శేఖర్, వీరవల్లి సోమేశ్వరరావు, మొగలనీడి శ్యాం, మహమ్మద్ ఉమర్ షరీఫ్, జమీర్, జీడికంటి రామారావు, కత్తి వసంత్, గగ్గల కిరణ్ కుమార్, నాగేంద్రకుమార్, కాసర సోమిరెడ్డి, శేషారెడ్డి, దున్న శివ, పిండి రాము, పవన్ రెడ్డి, నారాయణ, అంత్యం సురేష్, ధోనేపూడి రమణ, ప్రకాష్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.



కోటి సంతకాలు సేకరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

27న సహకార సంఘ ఉద్యోగుల ధర్నా



సమావేశంలో పాల్గొన్న ఉద్యోగులు

ద్వారకాతిరుమల: తమ సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 27న రాష్ట్ర సహకార బ్యాంకు వద్ద ధర్నా చేయనున్నట్టు రాష్ట్ర ప్రాథమిక వ్యవసాయ సహకార ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు తోట వెంకటరామయ్య తెలిపారు. స్థానిక సొసైటీ ఆవరణలో సంఘ జిల్లా అధ్యక్షుడు పి.సత్యన్నారాయణ అధ్యక్షతన శనివారం ఏలూరు జిల్లా సహకార ఉద్యోగుల సమావేశాన్ని నిర్వహించారు. పలు సమస్యలపై ధర్నా చేయనున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆర్.లింగరాజు, డీఎన్‌వీడీ ప్రసాద్, సొసైటీ ఉద్యోగుల సంఘ జిల్లా కార్యదర్శి సుబ్బారావు, కోశాధికారి వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ నేతకు మాజీ హోంమంత్రి పరామర్శ

ద్వారకాతిరుమల: మండలంలోని పి.కన్నాపురం గ్రామ మాజీ సర్పంచ్, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు కుక్కల గట్టియ్యను రాష్ట్ర మాజీ హోం మంత్రి, పార్టీ గోపాలపురం నియోజకవర్గ ఇన్చార్జి తానేటి వనిత శనివారం పరామర్శించారు. గట్టియ్య గత కొద్దిరోజులుగా ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. ఇటీవల ఆస్పత్రి నుంచి ఇంటికి వచ్చిన విషయం తెలుసుకున్న ఆమె, పార్టీ నాయకులతో కలసి ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ ప్రతాపనేని వాసు, పార్టీ రాష్ట్ర యువజన విభాగ సంయుక్త కార్యదర్శి పెద్దిరెడ్డి జ్యోతి శ్రీనివాస్, మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు దాసరి రాంబాబు, కొడుదుల ప్రసాద్, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు అల్లే వెంకటేశ్వరరావు, భోగరాజు చిన్ని, దాసరి రాజ్‌కుమార్, తోలేటి వెంకట సుబ్బారావు, ఆచంట సోమేశ్వరరావు, పిట్టు వెంకన్నబాబు, దాసరి కృష్ణంరాజు, డి.రమేష్, సోమవరపు వెంకన్న, తణుకు సురేష్ తదితరులు పాల్గొన్నారు.



వైఎస్సార్ సీపీ నాయకుడు గట్టియ్యను పరామర్శిస్తున్న మాజీ హోంమంత్రి

పారిజాత గిరిపై కళ్యాణ శ్రీనివాస గానామృతం



ఆలయంలో కల్యాణ శ్రీనివాస గానామృతం చేస్తున్న భక్తులు



శ్రీనివాస భజనతో గిరి ప్రదక్షిణ చేస్తున్న భక్తులు

జంగారెడ్డిగూడెం: గోకుల తిరుమల పారిజాతగిరి శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామి వారికి ప్రీతికరమైన రోజు శనివారం కావడంతో వేకువ జామున సుప్రభాత సేవ, తోమాల సేవ, ఆరాధన, తీర్థ ప్రసాద గోష్ఠి తదితర పూజలు నిర్వహించారు. పారిజాత గిరి ప్రదక్షిణ చేయుటకు తాడేపల్లిగూడెం మండలం కొమ్ముగూడెం గ్రామానికి చెందిన శ్రీ కల్యాణ శ్రీనివాస గానామృత బృందం శ్రీ స్వామి వారి గిరి ప్రదక్షిణ చేశారు. భక్తులకు ఆలయ కార్యనిర్వాహణాధికారి కలగర శ్రీనివాస్ స్వామి వారి ప్రసాదాలు, అందించారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు దండు ధనరాజు గొట్టుముక్కల భాస్కర్ రాజు, వాసవి సాయి నగేష్, బూరుగుపల్లి రవీంద్ర,వందనపు కృష్ణారావు, కానూరి శ్రీనివాసరావు, యెలూరి ఫణి కుమార్, పాల్గొన్నారు. ఆలయానికి పూజా టిక్కెట్లు, విరాళాలు, ప్రసాదాలు ద్వారా రూ. 93,900 ఆదాయం వచ్చినట్లు ఈవో తెలిపారు.

బంజారాల ఆధ్యాత్మిక మార్గదర్శి హాథీరామ్

టి.నరసాపురం: కృష్ణాపురం గ్రామంలోని సేవాలాల్ మహారాజ్ గుడి వద్ద బంజారా భజరంగి భేరి సంఘం ఆధ్వర్యంలో బంజారాల ఆధ్యాత్మిక మార్గదర్శి హాథీరామ్ ఏడుకొండలపై జీవ సమాధి అయిన త్యాగ దినాన్ని బర్సి ఉత్సవంగా బంజారాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు భూక్యా భీగనాథం, భద్రమ్మ దంపతులు భోగ్ భండారో కార్యక్రమం నిర్వహించారు. కమిటీ అధ్యక్షుడు జరభల చందా నాయక్ మాట్లాడుతూ కలియుగ దైవం శ్రీవెంకటేశ్వరస్వామికి బాలాజీ అని నామకరణం చేయడమే కాకుండా అతడితో చికాలాట ఆడి దైవాన్నే ఓడించిన మహా భక్తుడు హాథీరామ్ అన్నారు. కమిటీ ప్రధాన కార్యదర్శి భూక్యా వేణు గోపాల్ మాట్లాడుతూ హాథీరామ్ చూపించిన ఆధ్యాత్మిక మార్గంలోనే గోర్ బంజారాలు నడుస్తున్నారని, హాథీరామ్ మఠంలో గోర్ బంజారాల వారసత్వ హక్కులను తిరిగి కలిపించాలని, హాథీరామ్ మఠం పాలక మండలి నిర్వహణ బాధ్యతలు గోర్ బంజారాలకు అప్పగించాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో మాజీ గ్రామ సర్పంచ్ జరభల పూర్ణయ్య నాయక్, భూక్యా రాములు నాయక్, జరభల బాలాజీ, భూక్యా నాగరాజు. ధరవత్ దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



హాథీరామ్ బాబాకు పూజలు నిర్వహిస్తున్న బంజారాలు

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

చింతలపూడి: ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కమిటీ ఆధ్వర్యంలో శనివారం స్వచ్ఛ వాయువు థీమ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు కళాశాల ప్రాంగణంలో నడక సాగించి ఫ్రీ మోటార్ వెహికల్ డేను పాటించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి.శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపాల్ ఎన్‌జేకే నరేంద్రకుమార్, కమిటీ కో-ఆర్డినేటర్లు ఏవీఆర్ లెఫ్టినెంట్ మౌనిక, ఐక్యూ ఏసీ కో-ఆర్డినేటర్ సయ్యద్ మీర్ ఆసిమ్, విద్యార్థులు పాల్గొన్నారు.

వాయు కాలుష్య నివారణపై అవగాహన

జంగారెడ్డిగూడెం: ఛత్రపతి శివాజీ త్రిశత జయంతి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ ఎన్.ప్రసాద్ బాబు అధ్యక్షతన స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ విభాగంలో ఆధ్వర్యంలో విద్యార్థులు కళాశాల ప్రాంగణాన్ని శుభ్రం చేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బి.శ్రీనివాసరావు, అధ్యాపకులు ఎం.మధు, గాళ్ల శ్రీనివాసరావు, నెట్టా వినయ్, రెడ్ రిబ్బన్ క్లబ్ కో-ఆర్డినేటర్ వి.హనుమంతరావు, పి.సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

మొక్కల పెంపకం సామాజిక బాధ్యత

మొక్కలు పెంపకం సామాజిక బాధ్యతగా తీసుకుని ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచాలని ఇండ్‌ఫిల్ జోనల్ కంపెనీ డీజీఈ సాయిరామ్, డీజీవో వనచర్ల గణపతి అన్నారు. శనివారం పంగిడిగూడెం సచివాలయం, హైస్కూల్, లక్కవరం పోలీస్‌స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. జంగారెడ్డిగూడెం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటి, స్థానిక బోసుబొమ్మ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. పంగిడిగూడెం సర్పంచ్ కోట వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ అడవికొట్టు రవి, మాణిక్యాలరావు, లింగాల సత్యనారాయణ, మాంద్రు ఏసు, హైస్కూల్ హెచ్‌ఎం, లక్కవరం పోలీసులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఓ మొక్క నాటాలి

పోలవరం రూరల్: ప్రతి ఒక్కరూ ఓ మొక్కను నాటి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని ట్రికార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్ అన్నారు. పోలవరం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మొక్కలను నాటారు. కార్యక్రమంలో ఎంపీడీవో సీహెచ్ శ్రీనివాస బాబు, పలుశాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



పోలవరంరూరల్: మొక్కలు నాటుతున్న పంచాయతీ సిబ్బంది



జంగారెడ్డిగూడెం: సీఎస్‌టీఎస్ కళాశాల ప్రాంగణాన్ని శుభ్రం చేస్తున్న విద్యార్థులు

కార్యకర్తలకు అండగా డిజిటల్ బుక్



డిజిటల్ బుక్‌ను ప్రారంభిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

కుక్కునూరు: కూటమి ప్రభుత్వంలో అన్యాయానికి గురైన ప్రతి వైఎస్సార్‌సీపీ నాయకులకు, కార్యకర్తలకు అండగా నిలిచి న్యాయం చేసే దిశగా వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి డిజిటల్ బుక్‌ను రూపొందించారని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు తాండ్ర రాజేష్ అన్నారు. శనివారం కుక్కునూరు పార్టీ కార్యాలయంలో డిజిటల్ బుక్ ఆవిష్కరణ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ,వైఎస్సార్‌సీపీలో అన్యాయానికి గురైన ప్రతి నాయకుడు, కార్యకర్త ఫొటోలు, ఆధారాలు అప్లోడ్ చేసుకోవచ్చన్నారు. అంతేకాక ఐవీఆర్ఎస్ నెంబర్ 040-49171718కు కాల్ చేసి ఫిర్యాదు నమోదు చేసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గాడిద రామచంద్రం,వైఎస్సార్‌సీపీ ఉపాధ్యక్షుడు రాయి సత్యనారాయణ, నాయకులుమల్లెల చంటినాయుడు, కుచ్చర్లపాటి కృష్ణంరాజు, చిన్న నరసింహరాజు,భూపతి రంగరాజు,చిలకాల రమేష్, పెద్దిపల్లి రామయ్య,సావిలి ఏసు,పాముల లక్ష్మణ్‌రావు,రమాదేవి,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రచారానికే పరిమితమైన ప్రభుత్వం

కొయ్యలగూడెం: కూటమి ప్రభుత్వం పీపీపీ విధానం అంటే ప్రచారానికి పరిమితం అవుతున్న ప్రభుత్వం అని వైఎస్సార్‌సీపీ పోలవరం నియోజకవర్గం సమన్వయకర్త తెల్లం బాలరాజు ఎద్దేవా చేశారు. సీతంపేట గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకులు తోట జయబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన కోటి సంతకాల సేకరణలో ఆయన వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి జెట్టి గురునాథరావుతో కలిసి పాల్గొన్నారు. వైద్యాన్ని కార్పొరేట్ పరం చేసే పీపీపీ విధానం వైద్య విద్యకే అవమానమన్నారు. ఎంపీపీ గంజిమాల రామారావు, వెంకటేశ్వరరావు, ఏసు, శ్రీను, కె.రామకృష్ణ, కె.వీరరాజు పాల్గొన్నారు.



కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

ధన్వంతరి స్వామికి ప్రత్యేక పూజలు

కామవరపుకోట: నాయీ బ్రాహ్మణ సేవా సంఘ ఆధ్వర్యంలో ధన్వంతరి స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ర్యాలీ నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. నాయీ బ్రాహ్మణ సంఘ మండల అధ్యక్షుడు చెడే నాగరాజు మాట్లాడుతూ ధన త్రయోదశి రోజు ధన్వంతరి నారాయణ స్వామిని పూజించుకుంటారని కామవరపుకోట నాయీ బ్రాహ్మణ సంఘ పెద్దలు, మహిళలు, సభ్యుల సమక్షంలో పూజా కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు.



ధన్వంతరి స్వామికి పూజలు చేస్తున్న సంఘ సభ్యులు

ధన్వంతరి జయంతి

జంగారెడ్డిగూడెం: పట్టణ నాయీ బ్రాహ్మణ సేవా సంఘ ఆధ్వర్యంలో కమిటీ హాల్‌లో ధన్వంతరి స్వామికి శనివారం పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

ప్రయాణికుల అవస్థలు

కొయ్యలగూడెం: బస్సులలో ప్రయాణానికి శనివారం ప్రయాణికులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది. తెలంగాణ బంద్ నేపథ్యం మన రాష్ట్రం నుండి రాజమండ్రి విశాఖపట్నం వెళ్లే బస్సులపై పడింది. దీనికి తోడు దీపావళి నేపథ్యంలో వరుసగా మూడు రోజులు సెలవు రావడం మరింత రద్దీ కనపడడానికి కారణం అయ్యింది. కొయ్యలగూడెం పరిసర ప్రాంతాల నుంచి రాజమండ్రి వెళ్లడానికి బస్సు స్టాండ్‌లో గంట వేచి ఉన్నారు.